**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్ధం/ప్రసారార్ధం : విజయవాడ,

తేది : 12 ఏప్రిల్ , 2023.

## డిఎస్సీ – 98 ఉద్యోగాలను పూర్తిగా భర్తీ చేయాలి. రిజర్వేషన్లు అమలు చేయాలి.

– సిపిఐ(ఎం)

రాష్ట్రంలో 98 డిఎస్సీ పోస్టులను కుదించడమే కాకుండా రిజర్వేషన్‌లు అమలు జరపకపోవడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. పంచపాండవులు మంచం కోళ్ళ సామెతలా 98 డిఎస్సీలో 7000 పైచిలుకు ఖాళీలు ఉండగా 4534 ఖాళీలు మాత్రమే ఉన్నట్లు ప్రకటించి 4072 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించింది. పోస్టులు లేవని ప్రకటించిన జిల్లాలకు కూడా ఇతర జిల్లాల లాగే సర్దుబాటు చేసి అభ్యర్ధులకు న్యాయం చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. ప్రకటించిన పోస్టులను రిజర్వేషన్ల కోటా ప్రకారం పూర్తిగా భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రంలో 23 వేల టీచర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని తాము అధికారంలోకి వస్తే వాటిని భర్తీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ ఇప్పటి వరకు ఒక్క పోస్టునూ భర్తీ చేయలేదు. గత 4 సంవత్సరాలలో ఒక్క డిఎస్సీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించలేదు. వేలాది పోస్టులు ఖాళీలు ఉన్నా వాటిని నింపకుండా స్కూళ్ళను విలీనం చేసి, తరగతులను కుదించి, ఖాళీలను తగ్గించారు. పైగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు పొంతన లేని లెక్కలు చెబుతూ, నిబంధనల సాకులు చూపుతూ నిరుద్యోగులైన యువతను గందరగోళానికి గురిచేస్తున్నారు.

ఇప్పటికైనా మెగా డిఎస్సీ నిర్వహించి పూర్తి స్థాయిలో ఉపాధ్యాయ ఖాళీలను పూర్తి చేస్తేనే అందరికీ నాణ్యమైన ప్రభుత్వ విద్య అందుబాటులోకి వస్తుంది. అంతేతప్ప బైజూస్ లాంటి కార్పొరేట్ సంస్థలతో ఒప్పందాలు చేసుకుని టీచర్ల సంఖ్యను కుదిస్తే ఉన్న చదువులు అంటకాగుతాయి. డిఎస్సీ – 98 అర్హులైన అభ్యర్ధులందరికీ ఉద్యోగాలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. కటాఫ్ పద్దతిలో ఎంపిక వల్ల, రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడం వల్ల వందల సంఖ్యలో అభ్యర్ధులు ఉద్యోగాలకు దూరం అవుతున్నారు. ఇది ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్ధులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. కొన్ని జిల్లాలకు మాత్రమే ఎస్జీటి పోస్టుల సర్దుబాటు చేస్తున్నారు. ఆ పద్దతిలోనే అన్ని జిల్లాలకు సర్దుబాటు చేసి పోస్టులు కల్పించాలి. జరిగిన లోపాలను సరిదిద్ది 98 డిఎస్సీ, 2023 మెగా డిఎస్సీకి వేరువేరుగా నోటిఫికేషన్లు జారీ చేయాలని సిపిఐ(ఎం) కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి